




# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | 6 పేజీలు

గురువారం 26, సెప్టెంబరు 2024






## ప్రభుత్వ విద్యా సంస్థలే

# విద్యార్థుల భవితకు పట్టుకొమ్మలు...

**లక్ష్యాలను నిర్దేశించుకోండి...**

**ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోండి..**

**విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరు పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్ సెలబ్రేషన్స్**





ప్రభుత్వ విద్యాసంస్థలే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పట్టుకొమ్మలన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు.

బుధవారం చిత్తూరు నగరంలోని పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్ సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సెలబ్రేషన్స్ కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చేరుకున్న చిత్తూరు ఎంపీ గారికి,సిపిడిసి కార్యదర్శి రామకృష్ణ, ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవన జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ మీరా సాహెబ్, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు చంద్రశేఖర్, కళాశాల అధ్యాపకులు, ఎన్.సిసి విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలనే చేసి పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రెషర్స్ సెలబ్రేషన్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రసాద రావు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థల కంటే ప్రభుత్వ విద్యాసంస్థలే మిన్న అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్య నభ్యసించినవారెందరో ఉన్నత శిఖరాలను అధిరోహించి, ప్రజా ప్రతినిధులుగా దేశాన్ని పాలించారని, పాలిస్తున్నారని గుర్తు చేశారు. వారి స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని, తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో విద్యనభ్యసించినప్పుడే .. సమాజంలో గౌరవం దక్కుతుందన్నారు. అదే సమయంలో సమయం విలువను గుర్తించి నడుచుకోవాలని ఆయన విద్యార్థులకు హితబోధ చేశారు. పి వి కే ఎన్ లాంటి ప్రభుత్వ విద్యా సంస్థలు దేశ ప్రతిష్ఠతను ఇనుమడింప చేస్తున్నా యన్నారు. పివికేయన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందించేందుకు ఎప్పుడూ వెనుకాడ నన్నారు. విద్యార్థుల ఉన్నతికి బాటలు వేస్తున్న అధ్యాపకులను చిత్తూరు ఎంపీ ఈ సందర్భంగా అభినందించారు. సెలబ్రేషన్స్ తర్వాత చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు సత్కరించి, ఆయన సేవలను కొనియాడారు.



## పేదల పెన్నిధి, కార్మిక పక్షపాతి కందాటి శంకర్ రెడ్డి

తిరుపతి,25 సెప్టెంబర్,మనం న్యూస్: పేద ప్రజలు, కార్మిక వర్గాల అభ్యున్నత కోసం సేవా దృక్పథంతో నిరంతరం శ్రమించుటయే కాక ఎందరోకో రాజకీయ భవిష్యత్తు కల్పించి ఆదరించిన ఘనత తిరుపతి మున్సిపల్ మాజీ చైర్మన్ కందాటి శంకర్ రెడ్డి దేనని పలువురు కొనియాడారు. కందాటి శంకర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రుయా ఆసుపత్రి వద్ద పేదలకు బుధవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారి కుమారులు కందాటి సురేష్ రెడ్డి, కందాటి మిథున్ రెడ్డి, అభిమానులు తిరుమల టిడిపి అధ్యక్షులు తిరుమల రాజు యాదవ్, బిజీ కృష్ణ యాదవ్, ఆనంద్ యాదవ్, జె డబ్ల్యూ విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్లు దొడ్డ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, అమ్ములమ్మ, లలితమ్మ, సత్యవతి, చుక్కల దాము పాల్గొని శంకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 2000 మంది పేద ప్రజలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో పేద ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాలకు భరోసా కల్పించారని తెలియజేశారు. నేడు ఆయన లేకపోయినా ఆయన ఆలోచనలు ఆశయాలను పాటిస్తూ నమ్మిన పేద మహిళలకు యువతకు పార్టీ పరంగా తమంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులకు తామే ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి అభిమానులు పాతగుంట గిరి, కే సుబ్రహ్మణ్యం, నారాయణ, అంబురు సింధుజ, లక్ష్మి, పార్వతమ్మ, రామచంద్రారెడ్డి, మల్లెపూల బాల, మనీరెడ్డి, విజీ శ్యామలమ్మ, కెఎస్ లత, తరుణ, సరోజమ్మ, గీత, సరళమ్మ, టిడిపి నాయకులు కార్యకర్తలు, శంకర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమం, అభివృద్ధి ఫలాలు..

**ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం**

**"ఇది మంచి ప్రభుత్వం" సభలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

(చిత్తూరు సెప్టెంబర్ 24,మనం న్యూస్) : చిత్తూరు నగర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నా. అందుకే అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్తున్నా. రానున్న రోజుల్లో చిత్తూరు నగరంలోని ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటానని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వంద రోజుల ప్రజాపాలనను పురస్కరించుకొని బుధవారం బిఎస్ కణ్ణన్ ప్రభుత్వ కళాశాల మైదానంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిత్తూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతో స్థానిక నాయకులు, అధికారులను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. నగరంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలతోపాటు ఇతర సంక్షేమ ఫలాలను రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ అందించేలా కృషి చేస్తానన్నారు. పారిశ్రామికపరంగా, సాఫ్ట్వేర్ రంగంలో, మౌలిక సదుపాయాలు రంగాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని.. ఆయన ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజలకు అంతా మంచి జరుగుతుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని రానున్న మూడు నాలుగు నెలల్లో పుర్తిస్థాయిలో అమలు చేయటం జరుగుతుందన్నారు.

**మీ సమస్యలు చెప్పండి..**

సమావేశంలో భాగంగా.. హాజరైన మహిళలతో ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడారు. స్థానికంగా నెలకొన్న ఇబ్బందులను



వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా పలు ప్రాంతాల్లో నీటి సమస్య, రోడ్లు కాలువల నిర్మాణం, బస్సు సర్వీసులు, టిడ్కో గృహాలు, పింఛన్లు వంటి సమస్యలను మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మహిళల సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే.. అందరి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. షావుకారుపేటలో మూడు రోజుల్లో బోరు తోవ్విస్తామని హామీ ఇచ్చారు. నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో సత్వరం

5లో



## నితిన్ దంపతులను ఆశీర్వదించిన సీఎం స్టాలిన్

నరువి ఆసుపత్రి వ్యవస్థాపకుడు జీవి సంపత్ కుమారుడు నితిన్ సంపత్ దంపతులను బుధవారం తన నివాసానికి ఆహ్వానించిన తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ వారిని తన శ్రీమతి దుర్గా స్టాలిన్ తో కలసి ఆశీర్వదించారు. నితిన్ కు అడయార్ ఆనంద భవన్ ఎండీ కేటీ వెంకటేషన్ కుమార్తె అభిరామితో వివాహం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరు కాలేక పోయిన సీఎం, వారిని తన స్వగృహానికి ఆహ్వానించి ఆశీర్వదించారు.

## వెంకటగిరి పోలేరమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

**పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన: జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**



తిరుపతిటౌన్, సెప్టెంబర్ 25: వెంకటగిరి పోలేరమ్మ జాతరను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 26న నిర్వహించనున్న పోలేరమ్మ జాతరలో పోలేరమ్మ అమ్మవారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించేందుకు గౌరవ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గారిని నియమించినట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ జీవో 655 విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. వెంకటగిరి పోలేరమ్మ జాతరలో వారు రేపు సెప్టెంబర్26న ఉదయం 11.00 గంటలకు పాల్గొని అత్యంత వైభవంగా పట్టు వస్త్రాలను సమర్పిస్తారు అని కలెక్టర్ తెలిపారు.

# ఎటు వంటి లోటు పాట్లు లేకుండా ఘనంగా ఏర్పాట్లు

**ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



నెల్లూరు, మనం న్యూస్: ప్రసిద్ధ కసుమూరు దర్గా గంధ , ఉరుసు మహోత్సవాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు

కసుమూరు గ్రామం లో ఈనెల 29వ తేదీ నుండి అక్టోబర్ ఒకటో తేదీ వరకు మూడు రోజులపాటు జరిగే 247వ గంధ , ఉరుసు మహోత్సవాలను నిర్వహించేందుకు నగరంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మలోల ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశమునకు హాజరైన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ గంధ ఉరుసు మహోత్సవాలకు విచ్చేసే లక్షలమంది భక్తులు సంతృప్తి చెందేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా కసుమూరు చెరువును వెంటనే నీటితో నింపాలని సమావేశం నుండే ఫోన్ ద్వారా ఇరిగేషన్ ఎస్ ఇ కు తగు ఆదేశాలు ఇచ్చారు. అదేవిధంగా దర్గాకు వచ్చిన భక్తులకు అవసరమైన మంచినీటి వసతి సౌకర్యం కల్పించాలన్నారు. మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఇతర రాష్ట్రాల నుండి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున సరైన పార్కింగ్, బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. క్రౌడ్ మేనేజ్మెంట్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీస్, రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించారు. అవసరమైన చోట సైన్ బోర్డులు ఏర్పాటుచేసి భక్తులకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అదేవిధంగా దర్గా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇతర మండలాల నుండి శానిటేషన్ సిబ్బంది సేవలను వినియోగించుకోవాలన్నారు. అంబులెన్స్, ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయవలసిందిగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. దర్గా పరిసర ప్రాంతాల్లో ఫ్లడ్ లైట్లు, సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి శ్రీనివాసరావు కసుమూరు సర్పంచ్, కసుమూరు దర్గా భాధ్యులు, వక్ఫ్ బోర్డు, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ , ఇరిగేషన్ , ఏపీఎస్ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాగుంట పార్వతమ్మ మృతి తీరని లోటు.

**మాగుంట కుటుంబ సభ్యులకి ప్రగాడ సానుభూతి**

**రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**



నెల్లూరు,మనం న్యూస్: మాజీ పార్లమెంట్ సభ్యుడు ప్రముఖ వ్యాపార వేత్త స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి , సతీమణి మాగుంట పార్వతమ్మ మృతి పట్ల రాష్ట్రదేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సభ్యురాలుగా, శాసన సభ్యురాలుగా పలు హోదాల్లో పనిచేసి ప్రజలకు సేవలు అందించారన్నారు.మాగుంట సుబ్బరామిరెడ్డి దివంగతులైన తరువాత తొలిసారిగా ఆమె రాజకీయ రంగ ప్రవేశం చేసి లోక్ సభ సభ్యురాలుగా ఎన్నికయ్యారన్నారు.ఆ తరువాత2004లో కావలి నియోజకవర్గ నుండి శాసన సభ్యులుగా ఎన్నికయ్యారన్నారు.మాగుంట పార్వతమ్మ మరణించడం బాధాకరం అని ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలనీ ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని , వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు.



## మంత్రి ఆనం ను కలిసిన పట్టాభి

నెల్లూరు, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరుల సరఫరాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డిని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టాభిరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతిభకు పట్టం కట్టే విధంగా నామినేటెడ్ పదవులు ఇచ్చారని కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి పార్టీ గుర్తింపు ఇస్తున్నందుకు నిదర్శనం ఈ నామినేటెడ్ పదవులని తెలిపారు.



## నూతనంగా ఎంపికైన కార్పొరేషన్ చైర్మన్ లతో చంద్రబాబు సమీక్ష

**పదవులు పొందిన నేతలకు శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు**

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): అమరావతి సచివాలయం మొదటి బ్లాక్ లో నూతనంగా ఎంపికైన 20 కార్పొరేషన్ చైర్మన్లతో సీఎం చంద్రబాబు బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ గా నియమితులైన నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ హజరయ్యారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్, చంద్రబాబు ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం చంద్రబాబు నూతన చైర్మన్ లకు దిశానిర్దేశం చేశారు.

## వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం కాణిపాకం







కాణిపాకం సెప్టెంబర్ 25 మనం న్యూస్. శ్రీ స్వామివారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రత్యేక ఉత్సవాల్లో భాగంగా ఈరోజు కల్పవృక్ష వాహనం సందర్భంగా ఆలయంలో వివిధ రకాల పుష్పాలంకరణలు నిర్వహించడం జరిగింది, మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం నుండి క్షీర కలశములతో పురవీధుల్లో ఊరేగింపుతో మేళ తాళాలు, నవదుర్గ వేషాలు, విచిత్ర వేషాలు, కేరళ వాయిద్యం, తప్పెడ గుండ్లు, నడుమ పురవీధుల్లో వైభవంగా ఊరేగింపు నిర్వహించడం జరిగింది, తర్వాత ఆలయంలోని కళ్యాణ వేదిక నందు శాస్త్రోత్తంగా ప్రత్యేక కలిశాబిషేకం నిర్వహించడం జరిగింది, ఉభయదారులచే ఉచిత ప్రసాదం పంపిణీ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ గారు, మరియు దేవస్థానం ఈవో శ్రీ పట్టెం గురుప్రసాద్ గారు, కాణిపాకం ఎస్సై ధరణిధర్, స్థానిక నాయకులు దేవస్థానం సిబ్బంది అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

## 28న తిరుమలకు వెళ్లనున్న మాజీ సీఎం వైయస్ జగన్



తిరుమల,25సెప్టెంబర్,మనం న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకోనున్నారు. ఈనెల 27, శుక్రవారం రాత్రికి ఆయన తిరుమల చేరుకుంటున్నారు. మరుసటి రోజు సెప్టెంబరు 28, శనివారం ఉదయం స్వామివారిని దర్శించుకుంటారు. తాడేపల్లి వైఎస్‌ఆర్సీపి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

## వెంకటగిరి పోలేరమ్మ జాతర నిర్వహణకు రూ. 50 లక్షల పాయలను విడుదల

### దేవాదాయ శాఖామాత్యులు ఆనం రామ నారాయణరెడ్డి చొరవతో విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం



తిరుపతి, సెప్టెంబర్ 25: వెంకటగిరి పోలేరమ్మ జాతరను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 26న (నేడు) పోలేరమ్మ జాతరను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామ నారాయణ రెడ్డి వారి ప్రత్యేక చొరవతో ఆం.ప్ర ప్రభుత్వం 50 లక్షల రూపాయలు విడుదలకు అనుమతిస్తూ జి.ఓ నంబర్ 685 మేరకు ఉత్తర్వులు జారీ చేసారు.

## కల్పవృక్ష వాహన సేవలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్





కాణిపాకం సెప్టెంబర్ 25 మనం న్యూస్. స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. బుధవారం ఉదయం కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారి ప్రత్యేక ఉత్సవాల్లో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ముందుగా కల్పవృక్ష వాహనంను వివిధ రకాల పుష్పాలతో అలంకరించి స్వామి, అమ్మవార్లను వాహన సేవపై ఆశీనులు చేశారు. అనంతరం మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం నుండి క్షీర కలశములతో పురవీధుల్లో ఊరేగింపుతో మేళ తాళాలు, నవదుర్గ వేషాలు, విచిత్ర వేషాలు, కేరళ వాయిద్యం, తప్పెడ గుండ్లు, నడుమ పురవీధుల్లో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. తర్వాత ఆలయంలోని కళ్యాణ వేదిక నందు శాస్త్రోత్తంగా ప్రత్యేక కలశాభిషేకంను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం





వి కోట సెప్టెంబర్ 25 మనం న్యూస్:వి కోట మండలం కుంభార్లపల్లి పంచాయతీ గేస్తంపల్లి గ్రామము మరియు బోడిగుడ్లపల్లి పంచాయతీ చౌడేపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రంగనాథ్ .మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యానశాఖ ద్వారా అందించే వివిధ రాయితీ పథకాలు రైతులందరూ వినియోగించుకోవాలని తెలిపారు. 90%రాయితీ పై ఇస్తున్న డ్రిప్ లు సన్న మరియు చిన్నకారు రైతులు మరియు పెద్ద రైతులకు 70%రాయితీని వినియోగించుకోవాలని తెలిపారు.సాగు ఖర్చు తగ్గించుకొనే ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఆచరించి మంచి దిగుబడులు పొందాలని. యూనిట్ ఇన్చార్జి వినాయకం రైతులకు సూచించారు. ఉద్యానశాఖ. అధికారి మాట్లాడుతూ వరి లో ఆకుముడత గుర్తించడం జరిగిందన్నారు.దీని నివారణకు. క్వినాల్ ఫాస్ 2 మిల్లి లీటర్లు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.మిరపలో ఆకు ముడత గమనించడం జరిగింది,రసం పీల్చే పురుగుల నివారణకు..,వేప నూనె 2 మీ లీ/ లీ నీటికి , లేదా డైఫెన్తీయురాన్ 1.5 గ్రా/లీ నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు అదేవిధముగా ఉద్యానశాఖ తరుపున అమలు చేసే రాయితీ పథకాలు గురించి తెలియజేశారు పండ్లతోటలు విస్తరణ మరియు పూల మొక్కల సాగు,కూరగాయలలో మల్చింగ్ పద్ధతి లో సాగు చేయడం. తీగజాతి కూరగాయలకు శాశ్వత పందిళ్ళు,ఫాంపాండ్స్ నిర్మాణానికి రాయితీ ల గురించి రైతులు వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు మరియు రైతులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీవారి భక్తులకు అత్యంత భక్తి శ్రద్ధలతో సేవలు అందించండి







### అదనపు ఈవో

తిరుమల,25సెప్టెంబర్,మనం న్యూస్: శ్రీవారి సేవకులు అత్యంత క్రమశిక్షణ, అంకితభావం మరియు భక్తి శ్రద్ధలతో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు సేవలు అందించడమే కాకుండా యాత్రికులకు అందుతున్న వివిధ సేవలపై అభిప్రాయ సేకరణ చేయాలని టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి పిలుపునిచ్చారు.. తిరుమలలోని సేవాసదన్- 2లో బుధవారం సాయంత్రం జరిగిన సత్సంగ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన శ్రీవారి సేవకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, శ్రీవారి సేవకులు స్వామివారి భక్తులకు సేవలందించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తాము సేవలందించే ప్రాంతాలలో భక్తులకు అందుతున్న సదుపాయాలను గమనించి, వాటిపై అభిప్రాయ సేకరణను చేసి తమకు అందించి, తద్వారా వారికి అందుతున్న సౌకర్యాలు మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. ఆన్‌లైన్‌లో శ్రీవారి సేవ రిజిస్ట్రేషన్‌తోపాటు, ఎలక్ట్రానిక్ డిప్ సిస్టమ్ ద్వారా ఆలయ విధుల కేటాయింపులు ఎంతో పారదర్శకంగా జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం శ్రీవారి సేవకులకు ఆయనే స్వయంగా ఈ-డిప్ విధానంలో ఆలయ డ్యూటీని విడుదల చేశారు. అంతకుముందు శ్రీవారి సేవకులు కొరకు భజన, ధ్యాన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో చీఫ్ పీఆర్వో డాక్టర్ టీ రవి, పీఆర్వో కుమారి పి.నీలిమ, శ్రీవారి సేవ మరియు ప్రజా సంబంధాల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు అక్టోబరు 4న వార్షిక బ్రహ్మోత్సవాల తొలిరోజున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటన దృష్ట్యా శ్రీ పద్మావతి విశ్రాంతి గృహం, పాంచజన్యం, తదితర ప్రాంతాలను అదనపు ఈవో సంబంధిత అధికారులతో కూడి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, టిటిడి అటవీ శాఖ ఉపసంచాలకులు శ్రీనివాస్,డిప్యూటీ ఈవోలు రాజేంద్ర, ఆశాజ్యోతి, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి జీఎల్ఎన్ శాస్త్రి, విజిఓ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఏ మతానికి జరగని అన్యాయం హిందూ మతానికి జరిగింది

### ఏపీ సాధు పరిషత్ ఆవేదన



ప్రపంచంలోని ఏ మతానికి జరగని అన్యాయం ... హిందూ మతానికి జరిగిందని.. ఆనందాశ్రమ పీఠాధిపతి శ్రీనివాసానంద సరస్వతి స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో బుధవారం మీడియా ముందు రెడ్డిశేఖర్ రాయల్ , ఓంకార్ , జ్యోతి స్వరూపానంద తదితరులతో కలిసి స్వామి మాట్లాడుతూ .. వైసీపీ పాలనలో తిరుమల క్షేత్రం మంట కలిసిందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో వైకాపా పాలనలో 255 హిందువుల ఆలయాలలో దాడులు జరిగాయని గుర్తు చేశారు. సీఎం జగన్ హిందూత్వాన్ని మంట గలిపారన్నారు. సీఎం చంద్రబాబు అలిపిరి దాడి ఘటనలో ... ఆ వెంకటేశ్వర స్వామి దయవల్ల తనకు పునర్జన్మ కలిగిందని ఓ హిందువుగా చంద్రబాబు ఫీల్ అవ్వడం అందరికీ తెలిసిందే అన్నారు. అదేవిధంగా మాజీ సీఎం జగన్ పాలనలో క్రిస్టియన్ మతాన్ని ప్రోత్సహిస్తూ.. హిందూ మతాన్ని అణచి వేసే ప్రయత్నం జరగడం.. ప్రజలందరికీ తెలిసిన

విషయమే అన్నారు. సీఎం చంద్రబాబు ఉప సియం పవన్ కళ్యాణ్ ల పాలనలో మంచి పాలనతో పాటు హిందూ మతానికి భరోసా కల్పించారని తెలియజేశారు. తిరుమలలో అన్ని విధాలుగా లడ్డు , గదులు , దర్శనం లాంటి ఎన్నో వాటిలో అన్ని రకాలుగా వైసిపి దోచేసిందని ఆరోపించారు.

## లయన్స్ క్లబ్ తరపున ఉచిత మెగా వైద్య శిబిరం





కుప్పం సెప్టెంబర్ 25 మనం న్యూస్: కుప్పం మునిసిపల్ కార్మికులకు లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ ఆధ్వర్యంలో బి ఆర్ డి మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ , పి ఈ ఎస్ హాస్పిటల్ మరియు శాంతి డెంటల్ క్లినిక్ చే ఉచిత మెగా వైద్య శిబిరం మరియు ఉచిత మందులు పంపిణి చేయడం జరిగింది . ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ 140 మంది మునిసిపల్ కార్మికులకు ఇంతటి మంచి కార్యక్రమాన్నిసహకరించిన బి ఆర్ డి మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ అధినేత డా. బి . ఆర్ . సురేష్ బాబు కి , పి ఈ ఎస్ హాస్పిటల్ చైర్మన్ డా. దొరస్వామి నాయుడు కి , శాంతి డెంటల్ క్లినిక్ డా. సుదర్శన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. అదేవిదంగా డా. బి . ఆర్ . సురేష్ బాబు మాట్లాడుతూ నిత్యం శ్రమించే పారిశుధ్య కార్మికులకు ఆరోగ్యకరమైన సేవచేయడం మరియు మందులు అందించడం చాల ఆనందంగా ఉందన్నారు. అదివేదంగా పారిశుధ్య కార్మికులకు ఉచితంగా డెంటల్ కిట్ డా. సుదర్శన్ అందించారు. లయన్స్ క్లబ్ అడ్వైసర్ డా. మహేష్ మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరానికి సహకరించిన కమీషనర్ శ్రీనివాస రావు మరియు వారి సిబ్బంది కి ధన్యవాదాలు తెలియజేసారు. అదేవిదంగా ఈ వైద్య శిబిరానికి పాల్గొన పారిశుధ్య కార్మికులకు లయన్స్ క్లబ్ చే భోజనాలు అందించడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ అధక్ష్యులు సోమశేఖర్ , సెక్రటరీ సెంథిల్ కుమార్ , కోశాధికారి చరణ్ , సభ్యులు సెల్వం, శివ తేవర్ , మతిన్ , బాలాజీ , హర్ష , కౌన్సిలర్లు దాము , జాకీర్ , సురేష్ , సురేష్ కుమార్, జగన్ , స్థానిక నాయకులూ ఆర్ ఆర్ రవి , కన్నన్, బాబు , ఉమాపతి , పొన్నుస్వామి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యా పవన్ కళ్యాణ్ మా కూతురిని కాపాడండి

### క్యాన్సర్ తో బాధపడుతున్న కూతురిని కాపాడాలంటూ తల్లిదండ్రుల ఆవేదన



తిరుపతి జిల్లా, పిచ్చాటూరు మండలం , గోవర్ధనగిరి పోస్ట్, ఓబులరాజు కండ్రిగ లో నివాసముంటున్న మస్తాన్, సంగీత ల కుమార్తె అక్షయ గత మూడు సంవత్సరాలుగా బోన్ మ్యారో క్యాన్సర్ తో బాధపడుతున్నదని అక్షయను కాపాడాలంటూ మీడియా ముందు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో వారు మాట్లాడుతూ .. మొదట సిమ్స్,రుయా హాస్పిటల్లో చికిత్స చేయించామని.. డాక్టర్లు వేలూరు సీఎం సి హాస్పిటల్ కు రిఫర్ చేశారని తెలిపారు. తన బిడ్డను కాపాడేందుకు ఇప్పటివరకు 14 లక్షలు ఖర్చు చేశామని తెలిపారు. బోన్ మ్యారో ట్రాన్స్ఫరేషన్ కొరకు 20 లక్షలు పైగా ఖర్చు అవుతుందని అక్కడి వైద్యులు తెలుపారని అన్నారు. కూలి పని చేసుకునే తాము వైద్యానికి 20 లక్షల పెట్టుకునే స్తోమత లేదన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమకు సాయం చేయాలని వేడుకున్నారు. వైద్య ఖర్చు కోసం దాతలు సాయం చేసేందుకు 9666256162 నంబర్ కు సంప్రదించాలని అభ్యర్థించారు.

## స్మశానంలో సాక్షాత్ శివ దర్శనం కలిగింది

### జనసేన పార్టీ నేత రఘురాం

తిరుమల మొత్తం కల్తీ మయం.. దీనికి కారణం జగన్ రాజ్యాంగం.. అంటూ వైసీపీ పాలనలో టీటీడీ పాలక మండలి ద్వారా శ్రీవారి ఖజానాను వైసిపి లూటి చేసిందని.. జనసేన పార్టీ రైల్వే కోడూరుకు చెందిన పూల రఘురాం ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో బుధవారం మీడియా ముందు రఘురాం మాట్లాడుతూ.. తాను ఆ శ్రీరాముని జన్మ నక్షత్రంలో జన్మించానని తెలియజేశారు. అయోధ్యలో శ్రీరాముని ఆలయం నిర్మిస్తారని .. తనకు ముందే తెలుసునన్నారు. తాను స్మశానంలో శివ దర్శనాన్ని పొందానని తన్మయత్వంతో తెలియజేశారు. వైసీపీ పాలన వచ్చాక సమాజం మొత్తం కల్తీ అయ్యిందన్నారు. ఒకటిన్నర దశాబ్ద కాలం క్రితం రాజకీయ పార్టీగా ప్రారంభమైన ప్రజారాజ్యం పార్టీ నేటి వరకు కొనసాగి ఉంటే ... నేడు సీఎం చిరంజీవేనని కొనియాడారు. ఇకనైనా ప్రజలు మేలుకోవాలని పిలుపునిచ్చారు. దోపిడి పార్టీలను దూరంగా పెట్టాలని కోరారు.

## ప్రజలు మెచ్చిన ప్రభుత్వం .. కూటమి ప్రభుత్వం

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా



రామసముద్రం సెప్టెంబర్ 25 మనం న్యూస్: రామసముద్రం మండలం ఆర్. నడింపల్లి గ్రామంలో బుధవారం 'ఇది మంచి ప్రభుత్వం' అనే కార్యక్రమంలో జరిగిన గ్రామ సభకు ముఖ్య అతిథిలుగా మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష పాల్గొన్నారు. వారికి కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి వంద రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పెన్షన్ పెంపు, 16,437 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు చెల్లింపు, మూడు మండలాల్లో వచ్చిన వరదలకు కూటమి ఆధ్వర్యంలో ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా నిత్యావసరాలు, వంట సామాగ్రి, పంపిణీ ప్రజలను పునరావాస ప్రాంతాలకు చేర్చడం నియోజకవర్గంలో పలు రహదారులు, సీసీ రోడ్లు, డ్రైనేజీల, శంకుస్థాపన అలాగే దీపావళి కానుకగా గృహిణిలకు 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చిన హామీల అమలుకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసింది అని అన్నారు. అలాగే విజయవాడలో జరిగిన వరద బీభత్సం తెలిసిన విషయమే అయితే మదనపల్లి ఎమ్మెల్యే షాజన్న భాష దాదాపు నాలుగు లారీల నిత్యవసర సరుకులు వరద బాధితులకు అందించడం జరిగింది. ఇలాంటి ఎమ్మెల్యే మనకు కలకాలం ఉండాలని ఈ సందర్భంగా నియోజకవర్గం ప్రజలు కోరడం జరిగింది. అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే సమస్యలను ఎమ్మెల్యే షాజహాన్ భాష పరిష్కరించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రజల సేవకే అంకితమని ఈ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు మండల స్థాయి నాయకులు కూటమి మండల అధ్యక్షులు ప్రజలు ప్రభుత్వ అధికారులు నాయకులు,ప్రజలు పాల్గొనడం జరిగింది.

# వ్యవసాయ రంగంలో రైతుల అభివృద్ధికి ప్రాధాన్యత

### టిడిపి అధ్యక్షులు మావిళ్ళపల్లి సుధాకర్:



బుచ్చినాయుడు కండ్రిగ: సెప్టెంబర్:- 25 - మనం న్యూస్: వ్యవసాయ రంగంలో రైతు కష్టమును దృష్టిలో పెట్టుకొని, రైతు బాగుపడితే రాష్ట్రం బాగుపడుతుందని రైతు శ్రేయస్ కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు మావిళ్ళపల్లి సుధాకర్ నాయుడు, మాజీ గ్రంథాలయ చైర్మన్ కన్నయ్య నాయుడు పొలం పిలుస్తుంది కార్యక్రమంలో తెలిపారు. బుధవారం మండలంలోని కాటూరు, విజయ గోపాలపురం గ్రామపంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

రైతులకు వ్యవసాయ సాగులో అవసరమయ్యే సాంకేతిక సలహాలు, సూచనలు, రాబోయే రబీ సీజన్ (2024-25) కు సంబంధించి రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు అవగాహన కల్పించారు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పెట్టుబడి తక్కువ పద్ధతులపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతే రాజు రైతు వ్యవసాయ సాగు చేస్తేనే మనము ఈరోజు మూడు పూట్ల తినగలుగుతున్నాం గతంలో ఆంధ్రప్రదేశ్ సీఎం గా చంద్రబాబు నాయుడు వ్యవసాయ సాగు కొరకు రైతులకు సబ్సిడీలు వేరుశనగ విత్తనాలు, ట్రాక్టర్లు, రోటవేటర్లు, స్ప్రే మిషన్లు, పలు వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ద్వారా అందించేవారు . వ్యవసాయ సాగు నీటి కొరకు ఉచితంగా బోరు సౌకర్యం కల్పించేవారు . వ్యవసాయానికి మూలాధారమైన చెరువులను అభివృద్ధి పరిచేవారు జగన్ ప్రభుత్వంలో ఆ పథకాలన్నీ మాయమైనాయి. నేడు కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు పరిపాలనలో తిరిగి మళ్లీ అన్ని పథకాలు అందుబాటులోకి వస్తాయని తెలియజేశారు సీఎం చంద్రబాబు నాయుడు పాలన ప్రజాపాలనని వైపు నడుస్తుందని అందుకు అందరు సహకరించాలన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి భారతి వ్యసాయ అధికారి అజిత, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మల్లికార్జున్, రామాంజనేయులు, లావణ్య, భారత్, రామ్మోహన్, తెలుగుదేశం నాయకులు రైతులు పాల్గొన్నార

# రైతులకు పెట్టుబడి ఆర్థిక సహాయం కోసం తాహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

### వ్యవసాయ కార్మిక సంఘం-




బుచ్చినాయుడు కండ్రిగ:- సెప్టెంబర్ 25: రబీ సీజన్ లో వ్యవసాయ సాగు కోసం ప్రభుత్వం రైతులకు రుణ సౌకర్యం, పెట్టుబడి ఆర్థిక సహాయం అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుధవారం తాహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నలుగూరి రమణయ్య మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి రాజకీయ నాయకులు రైతులకు అది చేస్తాం ఇది చేస్తాం అంటూ హామీలు ఇస్తున్నారు అధికారంలోకి వచ్చిన తర్వాత గాలికి వదిలేస్తున్నారు. ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబు నాయుడు పెట్టుబడి సహాయం కింద రైతులకు 20వేల రూపాయలు ఆర్థిక పెట్టుబడి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఈ సీజన్లో వ్యవసాయ సాగు కోసం ప్రభుత్వం ద్వారా వ్యవసాయ సాగు కోసం ఎటువంటి రుణ సౌకర్యం లభించడం లేదు. దీంతో రైతులు బ్యాంకుల చుట్టూ వడ్డీ వ్యాపారస్తుల చుట్టూ తిరుగుతూ నాన్న ఇబ్బందులు పడుతున్నారు. అన్నదాతలకు పెట్టుబడి సహాయం కింద 20 వేల రూపాయలు, జీవో 22 రద్దు, భూ యజమాని సంతకం నిమిత్తం లేకుండా కౌలు రైతులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు, జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి మరమతులు చేపట్టి వ్యవసాయానికి సాగునీరు అందించాలన్నారు. పార్టీలకు అతీతంగా అన్నదాతలకు ప్రభుత్వం ద్వారా అందే అన్ని సంక్షేమ పథకాలు అందాలని కోరారు. రైతుల సమస్యలపై తాహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నలుగూరి రమణయ్య,. టి బాల గురవయ్య ఎస్ తిరుపాలయ్య ,కత్తి గురవయ్య, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు

### పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా

# 100 టెంకాయలు కొట్టిన డాక్టర్ మై ఫోర్స్ మహేష్




మదనపల్లి సెప్టెంబర్ 25,మనం న్యూస్ తిరుమల లడ్డు కల్తీపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్నటువంటి ప్రాయశ్చిత దీక్షకి సంఘీభావంగా బుధవారం మదనపల్లె లో ఉన్నటువంటి శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవస్థానం దగ్గర శ్రీవారికి 100 టెంకాయలు కొట్టి పవన్ కళ్యాణ్ దీక్షకి సంఘీభావం తెలిపిన జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా!! మైఫోర్స్ మహేష్. బుధవారం మదనపల్లిలోని శ్రీ ప్రసన్న వెంకటేష్ వెంకటరమణ స్వామి దేవస్థానం నందు జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు కల్తీపై గత మూడు రోజులుగా 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్న తరుణంలో పవన్ కళ్యాణ్ కి సంఘీభావంగా ఈరోజు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మై ఫోర్స్ మహేష్ ఆధ్వర్యంలో నోటుక 101 కొబ్బరికాయలు శ్రీవారి గుడి దగ్గర కొట్టి సంఘీభావం తెలియజేశారు ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ క్రైస్తవులకు ముస్లింలకు ఏ పండుగలు వచ్చినా ఏ సమస్యలు వచ్చినా ముందుండి నిలబడి మాట్లాడి ఎన్నో సహాయ సహకారాలు అందించారు హిందువులకు హిందూ గుడులు పైన గత కొన్ని సంవత్సరాలుగా గత వైసిపి ప్రభుత్వంలో గుడులు పైన ఎన్నో దౌర్జన్యాల జరిగిన సమయంలో ఇలాగే ఈ మధ్యనే శ్రీవారి తిరుమల లడ్డు కల్తీ జరిగిందని విషయం తెలిసినప్పటి నుంచి ఆ అపచారానికి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకులకు పూనుకొని 11 రోజులు దీక్ష చేస్తున్న ఇతరుణంలో మన వంతుగా ప్రతి ఒక్కరు సంఘీభావం తెలియజేస్తూ దీక్షలు వివిధమైన కార్యక్రమాలు చేస్తున్నామని వచ్చే శనివారం లేదా ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి పట్టణంలోని పుర ప్రముఖులు సంఘ సేవకులు వివిధ రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడంతో పాటు ఒకటో తేదీ రెండో తేదీ మూడో తేదీ పవన్ కళ్యాణ్ మూడో తేదీన దీక్ష విరమణచబోతున్నారు ఆ మూడు రోజులు పాటు ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ పవన్ కళ్యాణ్ చేస్తున్నటువంటి దీక్షకు పూర్తిగా మద్దతుగా మనం కూడా ప్రతి మండలంలో ప్రతి నియోజకవర్గంలో కార్యక్రమాలు చేస్తూ ఆయన దీక్షకు సంఘీభావం తెలియజేయాలని అలాగే ప్రతి హిందువు ఈరోజు శ్రీవారి లడ్డుపై అయితే గాని లేదా హిందూ ధర్మం పైన అయితే గాని హిందూ గుడులు పైన అయితే గాని జరుగుతున్న దాడులకు మనమందరు కూడా నడుము బిగించి పవన్ కళ్యాణ్ వెంట నడవాల్సిన సమయం ఆసన్నమైందని ఈ క్రైస్తవుల పైన ముస్లింల పైన ఏ చిన్న అవాంఛనీయ ఘటన జరిగిన రియాక్ట్ అయ్యే నాయకులు హిందువుల పైన హిందూ ధర్మం పైన హిందూ ప్రసాదాల పైన ఇంత అపశుద్ధి జరుగుతున్న మాట్లాడకపోవడం నిజంగా ఇది క్షమించరాని నేరం ప్రతి ఒక్కరూ ఈ హిందుత్వం పైన హిందూ ప్రసాదాలు పైన హిందూ గుడులు పైన జరుగుతున్న దాడులు పైన ప్రతి ఒక్కరు స్పందించి హిందుత్వాన్ని సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరు నడుంబించవలసిందిగా కోరుతున్నాం అలాగే హిందుత్వంలో కులాల కోసం కొట్టుకుంటు హిందుత్వాన్ని సనాతన ధర్మాన్ని గాలికి వదిలేస్తున్నాం దయచేసి ప్రతి ఒక్కరూ హిందుత్వాన్ని సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి నాయకుడు మాట్లాడాల్సిందిగా ప్రతి నాయకుడు పోరాడాల్సిందిగా ప్రజలు ప్రతి హిందువు నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైంది కావున ప్రతి ఒక్కరు హిందూ ధర్మ పరిరక్షణకై సనాతన ధర్మ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిందిగా కోరుకుంటున్నాను జనసేన పార్టీ నాయకులు చిత్తూరు జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్ అమర్ నారాయణ జనసేన పార్టీ నాయకులు జగదీష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ చేస్తున్నటువంటి దీక్షకు ప్రతి హిందువు పవన్ కళ్యాణ్ వెంట నడిచి హిందుత్వాన్ని సనాతన ధర్మాన్ని బలోపేతం చేయాల్సిందిగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సందీప్ రెడ్డి ఆంజనేయులు రామసముద్రం మండల అధ్యక్షులు చంద్ర జిల్లా కార్యదర్శి సనావుల చంబుగురి విశ్వనాథ్ లక్ష్మీపతి చిరంజీవి రమణారెడ్డి రెడ్డప్ప శంకర్ కొడెదల అప్సర్ నాగేంద్ర దేవేంద్ర మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు అవ్వండి.

**గురువారం ఉదయం 3కె రన్, వేస్ట్ టూ వండర్ పోటీలు : కమిషనర్ ఎన్.మౌర్య**






ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం సీతమ్మ నగర్ రోడ్డు, వెంకటరమణ లేఔట్ లోని పార్కు నందు విద్యార్థులు, మహిళలతో కలసి కమిషనర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మౌర్య మాట్లాడుతూ గాంధీ జయంతిని పురస్కరించుకుని 15 రోజులపాటు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పారిశుధ్య పనులు, పార్కుల్లో, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటడం, తడి, పొడి చెత్త వేరు చేయడం వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాల్సిన బాధ్యతః అందరిపైన ఉందని అన్నారు. పరిశుభ్రత అంటే ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా 26 వతేదీ గురువారం ఉదయం మూడు కిలోమీటర్ల పరుగు పందెం, వేస్ట్ టు వండర్ పోటీలు, వీధి నాటకాలు, పారిశుధ్య కార్మికులకు పి.పిఈ కిట్ల పంపిణీ, ఆరోగ్య పరీక్షల నిర్వహణ వంటి పలు కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. ఉదయం 6 గంటలకు వివేకానంద కూడలి నుండి ఎస్.వి.యూనివర్సిటీ వరకు ఈ పరుగుపందెం ఉంటుందని తెలిపారు. ఈ స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు మన వంతు బాధ్యతగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మహేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, మెప్మా కృష్ణవేణి, తదితరులు ఉన్నారు.

# స్విమ్స్ నందు 'ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవ కార్యక్రమం




శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఫిజియోథెరపీ కాలేజ్ ఆధ్వర్యంలో %ఔశీతీశ్రీస్త్రాప్రంఅశీప్పవతీఖజూ౦ ఖు౦% ప్రపంచ ఫిజియోథెరఫీ దినోత్సవం" ను పురస్కరించుకొని 25.09.2024వ తేది బుధవారం ఉదయం 11:30 గంటలకు స్విమ్స్ ఓపిడి. బ్లాక్ లోని శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా? రామ్ గారు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి స్విమ్స్ రిజిస్ట్రార్ డా? అపర్ణ ఆర్ బిట్లా,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా?వనజాక్షమ్మ, కాలేజి ఆఫ్ ఫిజియోథెరఫి ప్రిన్సిపల్ డా? కె. మాధవి, కాలేజి ఆఫ్ నర్సింగ్ డా.సుధారాణి, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉషాకలావత్ బయో ఇన్ఫర్మేటిక్స్ విభాగాధిపతి డా ఉమా మహేశ్వరి గార్లు జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కాలేజి ఆఫ్ ఫిజియోథెరఫీ ప్రిన్సిపల్ డా? కె. మాధవి గారు మాట్లాడుతూ... ఏదైన సమస్య వస్తే మాత్రలు, మందులు వేసుకొంటే సరిపోదు ఫిజియోథెరఫితో చాలా వరకు ఉపశమనం కలుగుతుందన్నారు. కీళ్ళ నొప్పులు విపరీతంగా పెరిగిపోతున్నాయి దీనికి కారణం వైరల్ ఇన్ఫెక్షన్ అన్నారు. అంతేకాకుండా ఒకేచోట కూర్చొని కంప్యూటర్, సెల్ చూడటం వల్ల, మెడనొప్పి, నడుము నొప్పి, కీళ్ళ నొప్పులు లాంటివి పెరిగిపోతున్నాయని, అలాగే డ్రైవింగ్, పని చేసే చోట ఎక్కువ నొప్పులు వస్తుంటాయని దీనికి శాశ్వత పరిష్కారం ఫిజియోథెరపితోనే సాధ్యమని పేర్కొన్నారు. ఫిజియోథెరపి చేయించుకోవడం వలన ఆరోగ్యంతో పాటు ఎంతో ఎక్కువ కాలం ఆరోగ్యంగా జీవించగలుతారన్నారు.

స్విమ్స్ రిజిస్ట్రార్ డా? అపర్ణ ఆర్ బిట్లా గారు మాట్లాడుతూ ఫిజియోథెరఫి ఉద్దేశ్యం అనారోగ్యం లేదా గాయం తర్వాత శారీరక విధులను పునరుద్ధరించడం. శరీరం శాశ్వత అనారోగ్యం లేదా గాయంతో బాధపడుతుంటే దాని ప్రభావాలను తగ్గించడానికి ఫిజియోథెరఫికి ప్రాధాన్యత ఇవ్వవచ్చు. ఫిజియోథెరఫి ఒక శారీరక చికిత్స ఇది. ఇందులో శారీరకంగా వచ్చే నొప్పిని నివారించడానికి విద్యుత్ పరికరాలతో పాటు కండరాలు, కీళ్ళు, నరాల సామర్థ్యాన్ని పెంచడానికి ఎక్సర్సైజుల ద్వారా చికిత్స చేస్తారని తెలిపారు. ఫిజియోథెరఫి ఫాకల్టీస్ లో బ్యాక్ పెయిన్(%ూదీూ%) అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ విభాగాధిపతులకు మెమోంటులను బహుకరించారు. ఫిజియోథెరఫి కాలేజ్ విద్యార్థులు పేపర్ మరియు పోస్టర్ ప్రజంటేషన్లో విజేతలకు సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో డా౹ఎ విశ్వనాథ్ రెడ్డి, డా?శ్రీకుమారి, డా?శాంతి డా? సురేష్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో ఏకొల్లులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్




స్విమ్స్, శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో బుధవారం దొరవారిసత్రం పిహెచ్ సి పరిధిలోని ఏకొల్లులో గల ఎంపిపి స్కూల్లో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వినియోగం క్యాన్సర్ కు కారణమవుతుందన్నారు. 40 ఏళ్లు పైబడిన మహిళలందరూ మూడేళ్లకోసారి రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సు ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం దొరవారిసత్రం పిహెచ్ సి పరిధిలో క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

కాగా, ఈ శిబిరంలో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ క్యాంపునకు విశేషంగా ప్రజలు విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. కాగా, దొరవారిసత్రం పిహెచ్ సి పరిధిలో సెప్టెంబరు 27న వేనుంబాక, సెప్టెంబరు 30న తొగరముడి పిహెచ్ సి పరిధిలోని కల్లూరులో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు.

ఈ కార్యక్రమంలో స్విమ్స్ శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి.పద్మావతి, సర్పంచ్ ఆవుల బ్లెస్సీ, పంచాయతీ కార్యదర్శి రామయ్య, స్థానిక నాయకులు బందిలి ఉదయకుమార్, యాగాని ఆదిముని, ముప్పాళ గోపాల్ రెడ్డి, హెచ్.వి మైథిలి, ఎంఎల్ హెచ్ పి మౌనిక, ఏఎన్ఎంలు శ్రావణి, డోరతి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, నర్సింగ్ సిబ్బంది, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

### జిల్లా పరిషత్ సీ.ఈ. వో గారు జోక్యం చేసుకొని

## జిల్లాలోని గ్రీన్ అంబాసిడర్ కార్మికులను ఆదుకోవాలి

**ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ నాగరాజు విజ్ఞప్తి**



చిత్తూరు జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వాహక అధికారి (సీ.ఈ.వో) రవి నాయుడు గారికి ఏఐటియుసి జిల్లా నాయకులు దాసరి చంద్ర వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు , ఏఐటీయూసీ జిల్లా నాయకులు దాసరి చంద్ర లు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పనులు నిర్వాహణ చేస్తున్న గ్రీన్ అంబాసిడర్ కార్మికులను కొంతమంది రాజకీయ నాయకులకు తలవొగి కొంతమంది అధికారులు 5, 10,15, 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులను పని నుండి తొలగించడం తో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు 25 ,30 నెలల జీతం రాకపోం యనప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు రోగాల బారిన పడకుండా రోగాలు ప్రబలకుండా తమ ఆరోగ్యాలను క్షీణింప చేసుకుంటూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి పారిశుద్ధ్య నిర్వహణ పనులను చేపట్టి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికులను కొంతమంది రాజకీయ నాయకులు,అధికారులు చేస్తున్న విధానాల వల్ల కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు కొత్తగా వచ్చిన జిల్లా పరిషత్ సిఈఓ గారు జోక్యం చేసుకొని స్వచ్ఛభారత్ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీఈఓ గారిని కలిసిన వారిలో ఏఐటీయూసీ చిత్తూరు నగర వర్కింగ్ ప్రెసిడెంట్ కె .రమాదేవి ఉన్నారు

## ప్రధానోపాధ్యాయులందరూ యూ డైస్ ప్లస్‌లో అప్లోడ్ చేయాలి: ఎంఇఓ బాబ్జి



పాకాల, సెప్టెంబర్ 25,మనం న్యూస్:మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల వివరాలు,విద్యార్థుల వివరాలు ,పాఠశాల మౌళిక వసతులను లియూ డైస్ ప్లస్‌లి వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని పాకాల మండలం విద్యా శాఖాధికారి బాబ్జి అన్నారు. బుధవారం స్థానిక యమ్.ఈ.ఓ.కార్యాలయంలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు చెందిన వివరాలు అన్ని నమోదు చేయాలని కోరారు. పాఠశాలలో ఎన్ని ఉపాధ్యాయుల పోస్ట్లు ఉన్నాయి,విద్యార్థులు ఎంత మంది ఉన్నారు,తరగతి గదులు ఎన్ని ఉన్నాయి, మరుగుదొడ్లు ఎన్ని ఉన్నాయి ఇలా అన్ని సౌకర్యాలను అప్లోడ్ చేయాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ప్రతి రోజూ సకాలంలో ఉపాధ్యాయుల హాజరు,విద్యార్థుల హాజరు నమోదు చేయాలని అన్నారు. యమ్.ఈ.ఓ.2 లింగయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు పెట్టిన పరీక్షలను దిద్ది ఫలితాలను ఆన్లైన్ చేయాలని కోరారు. మధ్యాహ్న భోజనం యొక్క మెనూ ను పాఠశాలలో డిస్ప్లే చేయాలని అన్నారు. పాఠశాలలో పనిచేసే ఆయా రోజుకు నాలుగు పర్యాయాలు శుభ్రం చేయాలని కోరారు. కార్యక్రమంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, సి.ఆర్.పి.లు ,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమావేశం...



చంద్రగిరి సెప్టెంబర్ 25 మనం న్యూస్ : మండలంలోని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమావేశం మండల విద్యాశాఖ అధికారులు కె. భాస్కర్ బాబు, శ్రీవరం లలిత కుమారి అధ్యక్షతన జరిగింది. బుధవారం ఈ సమావేశానికి తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి .శేఖర్ మరియు తిరుపతి డివిజన్ డిప్యూటీ విద్యాశాఖ అధికారి బాలాజీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంను ఉద్దేశించి %ణజూ% గారు మాట్లాడుతూ 27వ తేదీ స్థానికంగా ఉన్నటువంటి గొప్ప చరిత్ర కలిగిన చంద్రగిరి కోటనందు లైట్ షో (%ూ×+ు ూనూఔ%)గౌరవ చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు పులివర్తి నాని చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు. మండలంలోని ప్రతి పాఠశాల నందు విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని, గెలుపొందిన విద్యార్థులకు గౌరవ శాసనసభ్యులు వారి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. అదే విధంగా తిరుపతి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ 27వ తేదీ సుమారు వెయ్యి మంది విద్యార్థులతో చంద్రగిరి టవర్ క్లాక్ నుండి చంద్రగిరి కోట వరకు ర్యాలీ నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఎ.బి . బర్దన్ శతజయంతి సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో ఘన నివాళి

**కామ్రేడ్ ఎ.బి.బర్ధన్ ఆశయాలను కొనసాగిస్తాం: సిపిఐ**



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎ . బి.బర్దన్ గారి శత జయంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు నియోజకవర్గం ఆధ్వర్యంలో ఎస్టీయూ కార్యాలయం లో ఆయన చిత్రపటానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ ఎ.బి.బర్ధన్ గారి చరిత్రను ఆయన చేసిన పోరాటాలను త్యాగాలను వివరిస్తూ బర్దన్ గారి ఆశయాలను కొనసాగించాలని సిపిఐ నాయకులు చేత ప్రతిజ్ఞ చేయించారు. ఎ . బి బర్ధన్ బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యలు పరిష్కారం కోసం కాకుండా కార్మిక వర్గా5నికి ఎనలేని కృషిచేసి కార్మిక వర్గ సమస్యల పైన నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహించిన ఘనత ఎ బి బర్ధన్ కు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.సి. గోపీనాథ్, దాసరి చంద్ర ,కె విజయ గౌరీ, కే .రమాదేవి, బి.కుమారి, ఎ.జమ్మిలాబీ, నగర నాయకులు బి .మునుస్వామి వి.నాగరాజు, కె . హరినాథ్, ప్రియా తదితర్లుల్లు పాల్గొన్నారు

## నిస్వార్థ సేవలకు స్వచ్ఛంద సంస్థలే కీలకం

**రోటరీ క్లబ్, మానవత సంస్థ సభ్యుల వెల్లడి**






తిరుపతి సెప్టెంబర్ 25: సభ్య సమాజంలో నిస్వార్థ సేవలకు స్వచ్ఛంద సేవా సంస్థలే కీలకమని సామాజికవేత్తలు పేర్కొన్నారు. స్థానిక రోటరీ క్లబ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతనంగా ఏర్పాటైన తిరుపతి మానవత శాఖ సభ్యులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పుట్టపర్తికి చెందిన సాయి పల్లియేటివ్ కేర్ సెంటర్ నిర్వాహకులు రొటేరియన్ గుణ రంజన్ మాట్లాడుతూ వివిధ జబ్బులతో బాధపడుతూ చివరి దశలో ఉన్న వ్యక్తుల బాగోగుల సంరక్షణ విధి విధానాలను వివరించారు పది పడకలతో మాత్రమే కేర్ సెంటర్ లను నడపాలని తద్వారా ఇంటి వాతావరణం అందించడం సులభతరం అన్నారు అంతిమ దశలో ఉన్న వ్యక్తుల సుఖ సంతోషాలను ఆనంద ఘడియలను అందించేందుకు వాలంటీర్లు కుటుంబ సభ్యులు అందుబాటులో ఉండాలన్నారు మానవతా సంస్థ కార్యదర్శి సుకుమార్ రాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 123 శాఖలతో 80 వేల మంది సభ్యులతో సామాజిక సేవలు అందిస్తూ నిరంతరం ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో మానవతా సభ్యులు పాల్గొంటున్నారన్నారు ఈ సమావేశంలో మానవతా చైర్మన్ భార్గవ విద్యా సంబంధిత సభ్యులు రిటైర్డ్ హెడ్మాస్టర్ వేణుగోపాల్ భాస్కర్ రెడ్డి రోటరీ క్లబ్ అధ్యక్షులు సోము రవి కుమార్ కార్యదర్శి రాజేష్ కుమార్, గోవిందధామం వ్యవస్థాపక అధ్యక్షుడు టెంకాయల దామోదరం, అధ్యక్షులు హేమచంద్ర మాఘం, వేమూరి జయరాం ప్రసాద్, భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సోదరుడు పాండురంగం గుండెపోటుతో పరమపదించారు.

**ఎమ్మెల్యే కుటుంబంలో విషాదం**



సత్యవేడు, సెప్టెంబర్ 25, మనం న్యూస్,సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తోబుట్టువు (తమ్ముడు) కోనేటి పాండురంగం (68) బుధవారం మధ్యాహ్నం 2.40 గంటలకు గుండెపోటుతో పరమపదించారు. నారాయణవనం మండలం భీముని చెరువుకు చెందిన కోనేటి పాండురంగం రెండు రోజులు క్రితం అస్వస్థతకు గురికావడంతో బంధువులు చికిత్స నిమిత్తం హుటాహుటిన తిరుపతి లోని స్విమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం పాండురంగం కు హఠాత్తుగా గుండెపోటు రావడంతో తుది శ్వాస విడిచినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పాండురంగం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కు తోబుట్టువు (తమ్ముడు) కావడం గమనార్హం. ఉదయం నుండి ఎమ్మెల్యే ఆదిమూలం తిరుపతి స్విమ్స్ లోనే ఉండి సోదరుని చికిత్సను పర్యవేక్షిస్తున్నారు.

అయినా ఫలితం లేకపోయింది. ఈ ఘటనతో ఎమ్మెల్యే ఇంట విషాదఛాయలు అలుముకున్నాయి.



## ప్రధాన రోడ్డు మార్గాల్లో మెరుగైన వసతులకు ప్రణాళికలు సిద్ధం చేయండి

**కమిషనర్ సూర్యతేజ**

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్ ): నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రధాన రోడ్డు మార్గాల్లో వసతులను మెరుగు పరిచి, వాహన చోదకులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆర్%డ%బి, ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్థానిక బట్వాడీ పాలెం కూడలి నుంచి డైకాస్ రోడ్డు కూడలి వరకు జరగనున్న నూతన రోడ్డు నిర్మాణ పనుల్లో సుందరీకరణకు ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. రోడ్డుకు అనుసంధానంగా వర్షపు నీరు పారేందుకు అనువుగా డ్రైను కాలువల నిర్మాణం, డివైడర్ల ఏర్పాటు, సెంట్రల్ లైటింగ్, పచ్చదనం, గ్రిల్స్ ఏర్పాటు, సైక్లింగ్ పాత్, విశ్రాంతి తీసుకునేందుకు మధ్య మధ్యలో బెంచీల ఏర్పాటు, పాదాచారులకు నీడను ఇచ్చేలా మొక్కల పెంపకం వంటి అంశాలన్నీ నిర్మాణ ప్రణాళికలో భాగం చేయాలని కమిషనర్ స్పష్టం చేసారు. నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం నిర్మాణ పనులను వేగవంతం చేస్తూ, నాణ్యతలో పారదర్శకత పాటించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి నగర పాలక సంస్థ యస్.ఈ. లు గంగాధర , సంపత్ కుమార్, ఈ.ఈ. లు సంజయ్, శేషగిరిరావు, డి.ఈ.ఈ.లు ఏ ఈ.లు పాల్గొన్నారు.

## టిపిఆర్ఓ గా బాలకృష్ణ



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు నగర పాలక సంస్థ టౌన్ ప్రాజెక్టు రిసోర్స్ ఆఫీసర్ ( టి.పి.ఆర్.ఓ) గా డబ్బుగుంట బాలకృష్ణ ను కమిషనర్ సూర్యతేజ నియమించారు. ఈ మేరకు బుధవారం నియామక ఉత్తర్వులను బాలకృష్ణ అందుకున్నారు. బాలకృష్ణ గతంలో రెవెన్యూ అధికారి గా రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పని చేసి వున్నారు. అలాగే వెంకటగిరి, తిరువూరు మున్సిపల్ కమిషనర్ గా పనిచేసి వున్నారు. బాలకృష్ణ నునగరపాలక సంస్థ టిపిఆర్ఓగా నియమించడం తో పలు వురు అధికారులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## టిడ్కో గృహ సముదాయాల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టండి

**కమిషనర్ సూర్యతేజ**



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్) నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని వెంకటేశ్వర పురం టిడ్కో గృహ సముదాయాల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ పనులను చేపట్టాలని, మురుగు నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. ఎల్ %డ% టి సంస్థ ప్రతినిధులు, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం అధికారులతో కలిసి స్థానిక టిడ్కో గృహ సముదాయాల ప్రాంగణాన్ని కమిషనర్ బుధవారం పరిశీలించారు. ప్రాంగణంలో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ పనులను క్రమంతప్పకుండా చేపట్టాలని ఆదేశించారు. డ్రైను కాలువల మురుగు నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా, ప్రాంగణములోకి వెళ్లకుండా మోటార్ల ద్వారా ఎప్పటికప్పుడు తోడి వేయాలని సూచించారు. భగత్ సింగ్ కాలనీ ప్రాంతంలో మురుగునీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం సమీపంలోని మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని కమిషనర్ తనిఖీ చేసి వివిధ విభాగాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. శుద్ధి కేంద్రం నిర్వహణలో ఏవైనా యంత్రాల మరమ్మతులు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిరంతరం ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. నగర వ్యాప్తంగా అన్ని డ్రైను కాలువలను వీలైనంత త్వరగా శుద్ధి కేంద్రాలకు అనుసంధానం చేస్తున్నామని, అన్ని ప్రాంతాల్లో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ ఉండేలా అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, హౌసింగ్ ఈ.ఈ, సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కోర్టు ఫీజు స్టాంపులు ఏర్పాటు చేయండి

**అడ్వకేట్ సాయి ప్రసాద్**

కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 25:కావలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కోర్టు ఫీజు స్టాంపులు ఏర్పాటు చేయాలని అడ్వకేట్ సాయి ప్రసాద్ ఒక ప్రకటనలో బుధవారం తెలియజేశారు. ప్రజలకు, న్యాయ వాదులకు, న్యాయ వాదుల గుమాస్తా లకు ఒకట్లు, రెండు, అయిదు, పదులు, ఇరవై రూపాయల స్టాంపులు లభించక అనేక విధాలుగా ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా ఏదైన సమాచారం కోసం కాని, అప్లికేషన్లుకు గాని కోర్టులందు బత్తాలు లేదా ప్రాసెస్ ఫీజు కట్టాలంటే సదరు స్టాంపులు లభించక ఇబ్బంది పడుతున్నారు. కావున సదరు స్టాంపులు తక్షణమే తెప్పించాలని అని సామాజిక కార్యకర్త మరియు న్యాయ వాది ఐ.సాయి ప్రసాద్ తెలిపారు. ఈ స్టాంపులు రిజిస్టర్ కార్యాలయంలో లభించక బ్యాంకు రుణాలు మరియే ఇతర రుణాలు పొందేందుకు చిన్న చిన్న డాక్యుమెంట్లు తయారు చేయడం లో కోర్టు ఫీజు స్టాంపులు ముఖ్య అవసరం. ఆ స్టాంపులు లభించక ప్రతి రోజూ ప్రజలు అటు నెల్లూరు కానీ, కందుకూరు కాని వెళ్లాలి. కావున తక్షణమే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పెద్ద మొత్తం లో ఈ స్టాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు, న్యాయ వాదులకు, న్యాయ వాదుల గుమాస్తా లకు ఇబ్బంది లేకుండా చేయాలని సామాజిక కార్యకర్త, న్యాయవాది. ఐ.సాయి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు తద్వారా వ్యాపార లావాదేవీలు కూడా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పెంచుకోవచ్చు అని ఈ సందర్భంగా సాయి ప్రసాద్ తెలిపారు.

## మాగుంట పార్వతమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.



నెల్లూరు, మనం న్యూస్: స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి సతీమణి మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ పార్థివ దేహానికి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాళు లర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. మాగుంట పార్వతమ్మ పార్లమెంట్ సభ్యురాలిగా, శాసనసభ్యులుగా ప్రజలకు అనేక సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు.

## తాగి వాహనం నడిపితే ఇకపై జైలుకే..

**మద్యం సేవించి వాహనం నడిపిన 4 గురు డ్రైవర్లకు జరిమానా తో పాటు జైలు శిక్ష**

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 30 మంది నిందితులకు ఒక్కొక్కరికి రూ.10,000/- ల చొప్పున మొత్తం రూ.3,00,000/- ల జరిమానా విధించిన 4వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు తిరుపతి గౌరవ జడ్జి గ్రంధి శ్రీనివాస్- ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి. అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు.- తాగి వాహనం నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే.. అందులో మీ ఆత్మీయులు కూడా ఉండవచ్చు..మద్యం సేవించి వాహనం నడిపే ముందు ఒకసారి మీ ఆత్మీయుల గురించి ఆలోచించండి..జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డీఎస్పీ రామకృష్ణ చారి, కేసుల వివరాలు వెల్లడించారు. తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 30 మంది ముద్దాయిలను 4 వ అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగా గౌరవ జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10,000/- చొప్పున మొత్తం 30 మందికి 3,00,000/- జరిమానా మరియుందులో నలుగురికి జైలు శిక్ష గా తీర్పు చెప్పినారు.

ఆటో డ్రైవర్లు: 1) %వీ%. పవన్ కుమార్, వయస్సు 31, తండ్రి చంద్రశేఖర్, వినాయక నగర్, తిరుపతి. 2) %వీ%. కార్తీక్, వయసు 30, తండ్రి ముత్తు, లీలామహల్ సర్కిల్, తిరుపతి. అను వారికి మూడు రోజులు జైలు శిక్ష. టు వీలర్ డ్రైవర్లు: 3) %వీ%. నరేష్ బాబు, వయస్సు 30 , తండ్రి శివన్న, పీకే లేఅవుట్, తిరుపతి. ) %జ%. బాలాజీ, వయసు 31, తండ్రి సురేష్ బాబు, రెడ్డి వారి పల్లి, కడప, అను వారికి రెండు రోజులు జైలు శిక్ష గా విధించారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరు ను జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్., గారు అభినందించారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా బాధ్యత తో విధులు నిర్వర్తించాలని సూచించారు.

## ఎస్టీలకు స్మశాన స్థలాన్ని కేటాయించిన మండల తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్.



బంగారుపాళ్యంసెప్టెంబర్ 25. మనం న్యూస్: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం మొగిలి స్మశాన వాటికను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం మొగిలి ఎస్టీ కాలనీ స్మశాన వాటికను బంగారుపాలెం తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ లతోపాటు సర్వేర్లు వీఆర్వోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి స్మశాన స్థలాన్ని కేటాయించడం జరిగింది. దీనికి సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్ వారికి పంపించడం జరుగుతుందని తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు. మొగిలి ఎస్టీ సంఘ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆకతాయికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షిస్తాము

**ఎస్సై వెంకటసుబ్బయ్య**



(వెదురు కుప్పం: మనం న్యూస్ సెప్టెంబర్ 25): వెదురు కుప్పం మండలం లో నిన్నటి దినము అనగా 24-09-24 వ తేదీ సాయంత్రం సుమారు 5:00 గంటలకు జి పవన్ కుమార్, తండ్రి గణేష్ , వయస్సు 23 సంవత్సరాలు, మారేపల్లి దళిత వాడకు చెందిన వ్యక్తి వెదురుకుప్పం మండలం. మద్యం సేవించి చవటగుంట గ్రామం వద్ద వాహనాలను నడుపుతూ ప్రజలకు భయభ్రాంతులు గురి చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని వెదురు కుప్పం పోలీసు వారు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్, పుత్తూరు వారి వద్ద ఈ దినం హాజరపరచగా 15 రోజులు రిమాండ్ విధించడమైనది.వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు. అదేవిధంగా ఆకతాయికి పాల్పడిన వ్యక్తులను ఎంతటి వారైనా సరే వాళ్లను రిమాండ్ కు పంపించేది ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆగతాయి చేసే వాళ్లను వాహనాలను అతి వేగంగా నడిపే వ్యక్తులను గుర్తించి న్యాయస్థానానికి ఉపయోగిస్తామని వెల్లడించారు.

## నెల్లూరు జిల్లా రాపూరు అడవుల్లో 15 ఎర్రచందనం దుంగలు స్వాధీనం : ఒకరు అరెస్టు



తిరుపతి క్రైమ్,25సెప్టెంబర్,మనం న్యూస్: నెల్లూరు జిల్లా రాపూరు అటవీ ప్రాంతంలో 15 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని, ఒక వ్యక్తిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ మురళీధర్ సూచనలతో కడప సబ్ కంట్రోల్ ఆర్ ఐ చిరంజీవులు కు చెందిన ఆర్ ఎస్ ఐ ఎం. మురళీధర్ రెడ్డి టీమ్ మంగళవారం రాత్రి నుంచి రాపూరు అటవీప్రాంతంలో కూంబింగ్ చేపట్టింది. వీరు గోనుపల్లి నుంచి చాటగిరి చెలలు వద్ద చేరుకోగా అక్కడ కొందరు మోటారు సైకిల్ పెట్టుకుని కనిపించారు. వారిని చుట్టుముట్టడం తో వారిలో కొందరు పారిపోగా ఒకరు పట్టుబడ్డారు. ఇతనిని గోనుపల్లి కి చెందిన వ్యక్తి గా గుర్తించారు. సమీపంలో 15 ఎర్రచందనం దుంగలు కల డంప్ కనిపించింది. వాటిని స్వాధీనం చేసుకుని, పట్టు బడిన వ్యక్తిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఎస్ ఐ సీహెచ్. రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కోలా ఆనంద్ నేతృత్వంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 25,మనం న్యూస్. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తిలోని స్థానిక పాత మద్రాసు కూడళ్ళలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ సమగ్ర మానవతావాదం యొక్క గౌరవనీయమైన చిహ్నం, అతను ఒక సిద్ధాంతకర్త మరియు పాలన రాజకీయాల యొక్క ప్రత్యామ్నాయ నమూనా కోసం మార్గదర్శక శక్తని, గ్రామాన్ని ఆధారం చేసుకొని వికేంద్రీకృత రాజకీయాలు స్వావలంబన ఆర్థిక వ్యవస్థను భారతదేశానికి ఆయన దృశ్యమానం చేశారని అన్నారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ కమిటీ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిలు పుణ్యం డిల్లీ కుమార్, మద్దూ వాసు యాదవ్, జీవి అమర్నాథ్, తానికొండ్ల భరత్ కుమార్, నాయుడు సూర బిందు కుమార్, కదూరు సమంత, కదూరు త్రివిక్రమ్, చెందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమం, అభివృద్ధి ఫలాలు..

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకుంటామన్నారు. స్వయంగా ఎమ్మెల్యే ముందుకొచ్చి తమ సమస్యలు అడగడంతో మహిళలు సంతోషంతో వర్షం వ్యక్తం చేశారు.

సమావేశంలో భాగంగా నగర కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ గడిచిన వంద రోజుల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. మేయర్ ఎస్ అముద, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజహసింహులు, మాజీ మేయర్ కటారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఇందు మాట్లాడారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, నగరపాలక అధికారులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు

## బీజేపీ ఆధ్వర్యంలో పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ జయంతి



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 25,మనం న్యూస్.బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ఆధ్వర్యంలో పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ జయంతి ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. భారతీయ జనతా పార్టీ పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ జయంతిని శ్రీకాళహస్తి శ్రీరామ్ నగర్ కాలనీ బూత్ నెంబర్ 109 నందు తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమా గారు, జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్ గారు, వార్డులోని బిజెపి కార్యకర్తలు, పాల్గొని పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.

## డా. రాధాకృష్ణన్ నేషనల్ ఎక్సెన్స్ అవార్డు అందుకున్న మురళి



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 25,మనం న్యూస్.డా. రాధాకృష్ణన్ నేషనల్ ఎక్సెన్స్ అవార్డు ను గుమ్మడి మురళి అందుకున్నారు. ఈ సందర్భంగా గుమ్మడి మురళి ని బుధవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు శేష వస్త్రంతో సత్కరించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని బహూకరించారు.

## సివిల్ సప్లైస్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు తక్షణమే పెంచాలి

**ఏఐటీయూసీ డిమాండ్**



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 25,మనం న్యూస్. శ్రీకాళహస్తి పట్టణ%శీ% లోని సివిల్ సప్లై గోడౌన్ వద్ద హమాలీలకు కూలీరేట్ల పెంపుదల చేసి ఎరియర్స్ తో కలిపి జి.ఓ. విడుదల చేయాలిని, రూట్ ఆప్టిమేషన్ రద్దు చేయాలని కోరుతూ ఏ ఐ టి యూ సి ఆధ్వర్యంలో నల్ల రిబ్బనులతో నిరసన చేస్తూ ధర్నా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ సివిల్ సప్లైస్ కార్మికులకు పాత అగ్రిమెంట్ అయిపోయి 9 నెలలు గడుస్తున్నా ఇంతవరకు నూతన అగ్రిమెంట్ చేయడానికి ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తా ఉందని ఆరోపించారు. ప్రతినెల ఐదో తారీకు లోపల జీతాలు ఇవ్వాల్సినటువంటి అవసరం ఉందని అలాకాకుండా ప్రతినెల 18 అయినా కూడా జీతాలు చెల్లించలేదని తిరుపతి డిఎం గారు సివిల్ సప్లై కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని కొత్తగా చేరినటువంటి హమాలీలకు పిఎఫ్ కార్డులు ఇవ్వడానికి కూడా డిఎం గారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉన్నారని ఆరోపించారు. జీతాలు అడిగితే డిటిల పైన నెపం నెప్పుతూ కాలయాపన చేస్తూ ఉన్నారని అలాగే జిల్లాలో ఇప్పటివరకు యూనిఫామ్ కుట్టు కూలీలు అడిగితే మేము ఇవ్వమని చెప్పడం ఎంతవరకు సమంజసం అని డిఎం ని ప్రశ్నించారు. ఇట్లాగే కొనసాగితే డీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ జనామాల గురవయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి గోపి రూరల్ మండలం కార్యదర్శి మిర్చిల శివకుమార్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసిరాజు సార్ శ్రీనివాసులు గురవయ్య సివిల్ సప్లై జిల్లా అధ్యక్షులు అయ్యప్ప దయాకర్ నాయుడు గిరి రుకేష్ బాబు రాజు తదితరులు పాల్గొన్నారు.

## మన్నవరం బెల్ ప్రాజెక్టును పరిశీలించిన ఎమ్మెల్యే బొజ్జల



శ్రీకాళహస్తిరూరల్,సెప్టెంబర్ 25,మనం న్యూస్.శ్రీకాళహస్తి రూరల్ మండలం మన్నవరం గ్రామంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన బెల్ ప్రాజెక్టును బుధవారం తిరుపతి జిల్లా కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పరిశీలించారు. ప్రాజెక్టు ప్రతినిధులతో చర్చించారు.ఈ బెల్ ప్రాజెక్టు పై ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధానమంత్రి మోదీ దృష్టికి తీసుకెళ్ల నున్నట్లు బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు.

## చింత చెట్టు తొలగించండి వృద్ధుడి వేడుకలు...



చౌడేపల్లి సెప్టెంబర్ 25 మనం న్యూస్: తన ఇంటి పై చింతచెట్టు కూలే ప్రమాదం ఉందని తొలగించాలని ఓ వృద్ధుడు వేడుకుంటున్నాడు... అతని కథనం మేరకు... చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీ కొలింపల్లికి చెందిన భజంత్రీ నారాయణప్ప ఇంటి ముందు చింత చెట్టు ఉంది ఇటీవల కురుస్తున్న కొద్దిపాటి వర్షానికి చెట్టుకున్న కొమ్మలు విరిగి ఇంటిపై పడ్డాయి అప్పట్లో ఎవరు ఇంట్లో లేకపోవడంతో ఎలాంటి నష్టం వాటిల్ల లేదు అయితే ఇంకా చెట్టు మొత్తం ఇంటిపై పడే ప్రమాదం ఉందని నారాయణప్ప వాపోతున్నాడు అడపా దడపా కురుస్తున్న వర్షాలకు తరాల నాటి చెట్టు ఇంటిపై పడే ప్రమాదం ఉందని దీంతో రాత్రిళ్ళు తమకు నిద్ర పట్టడం లేదని అతను భయాందోళన వ్యక్తం చేస్తున్నాడు చింత చెట్టు యజమానుల్లో ఒకరు తొలగించేందుకు ఆమోదం తెలిపారని సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి కూలేందుకు సిద్ధంగా ఉన్న చెట్టును తొలగించి రక్షించాలని నారాయణప్ప కోరుతున్నాడు కాగా ఇప్పటికే రెవెన్యూ అధికారులకు మొరపెట్టుకున్నానని అతను తెలిపాడు

## నరశింగాపురంయాదవ్ వీధిలో విద్యుత్ తీగల వల్ల ప్రమాదం పొంచి ఉంది..!



చంద్రగిరి, సెప్టెంబర్25 మనం న్యూస్: మండల పరిధిలోని నరశింగాపురం పంచాయితీ యాదవ వీధి లో విద్యుత్ తీగలు వల్ల ప్రమాదం జరిగే పరిస్థితి నెలకొని ఉందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. నరిశింగాపురం పంచాయతీ లో వ్యవసాయ భూములకు, బోర్లు వేయాలన్న, దుక్కి దున్నే వరి కోసే ట్రాక్టర్లు వెళ్లాలన్న, రైతులు పశు వుల కోసం ట్రాక్టర్ల గుండా గడ్డి తీసుకువెళ్లాలన్నా, గ్రామంలో దేవుడు ఊరేగింపులు చేసుకోవాలన్న ఈ కరెంటు తీగలు వల్ల ప్రమాదం జరిగే పరిస్థితి నెలకొని ఉన్నదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పగటిపూట అయితే ఆ వీధిలో ఉన్న స్థానికులు వచ్చి వెళ్లే ట్రాక్టర్లకు ,బోరు లారీలకు, టిప్పర్లకు, వరి కోసి దుక్కి దున్నే ట్రాక్టర్లకుజాగ్రత్తగా తెలిపేవారు. అదే రాత్రి సమయాల్లో ఇలాంటి పెద్ద పెద్ద వాహనాలు వస్తే విద్యుత్ తీగలు తెగి ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని, అందువల్ల సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకుని ప్రమాదం జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని విద్యుత్ స్తంభాలు రోడ్డుకు ఉత్తర భాగమున ఉన్నాయని, ఒక విద్యుత్ స్తంభం మాత్రం ఆ వీధిలోనే ఆర్ ఆర్ గార్డెన్స్ దగ్గరగాఉన్న విద్యుత్ స్తంభం నుండి రోడ్డు కుదక్షిణ వైపు ఏర్పాటుచేసిన విద్యుత్ స్తంభంకు ఏర్పాటుచేసిన విద్యుత్ తీగలు క్రిందికి వేలాడుతున్నాయి. ఆ ఒక్క పోలు ను రోడ్డుకు ఉత్తరం సైడ్ ఏర్పాటు చేసినచో ప్రమాదం జరగకుండా ఉంటుందని స్థానికులు అంటున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

# కావలి అమ్మకు ఘన నివాళి

**పార్వతమ్మకు నివాళులు అర్పించిన కావలి ఎమ్మెల్యే కావ్య**





కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 25: కావలి అమ్మ, మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ కు కావలిలో ఘననివాలి అర్పించారు. కావాలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని నివాళు లర్పించి ఆమె సేవలను కొనియాడారు. బుధవారం కావలి పట్టణంలోని ట్రంక్ రోడ్డుకు ఒంగోలు మాజీ ఎంపీ, కావలి మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ పేరును పెడతామని, ఆ విధంగా మున్సిపాలిటీలో తీర్మానం కూడా చేయిస్తామని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. కావలి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో అలాగే బ్రిడ్జి సెంటర్ లో నిర్వహించిన మాగుంట పార్వతమ్మ సంస్మరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి ప్రజల అమ్మ మాగుంట పార్వతమ్మ మరణం రాజకీయ పార్టీలకు, కావలి పట్టణ ప్రజలకు తీరని లోటన్నారు. నిత్యం కావలి పట్టణంలో ఎవరో ఒకరితో మమేకమవుతు తన భావాలు పంచుకునేంతగా పార్వతమ్మ జీవితం కావలితో మమేకమై ఉందని తెలిపారు. నా రాజకీయ ఆరంగేట్రం మాగుంట పార్వతమ్మ దయ వలనే అని, జలదంకి సొసైటీ అధ్యక్షుడిగా, జలదంకి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా పనిచేయడం జరిగిందన్నారు. భర్త మాగుంట సుబ్బరామరెడ్డి మరణానంతరం రాజకీయాల్లోకి వచ్చి మెట్టినింటికి, పుట్టినింటికి వన్నెతెచ్చిన మహనీయురాలు మాగుంట పార్వతమ్మ అని కొనియాడారు. నిత్యం ప్రజా సేవకై పరితపించిన మానవతా మూర్త అన్నారు. సామాన్య కార్యకర్త కోసం జిల్లా కలెక్టర్ నుండి ముఖ్యమంత్రి వరకు సైతం వెళ్లి పని పూర్తి చేయడం ఆమె నైజమన్నారు. ఈరోజు మనం నడిచే కావలి ట్రంకు రోడ్డు ఆ మహాతల్లి బిక్ష అని తెలిపారు. ఆమె ఆశయ సాధనకు కృషి చేస్తానని తెలిపారు. టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టిడిపి నేతలు గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, నాయుడు రాంప్రసాద్, తిరివీధి ప్రసాద్, జనసేన నాయకులు సిద్దు, పొబ్బా సాయి విటల్, ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉమ, విద్యార్థులు, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌడ కల్లుగీత సొసైటీలకే 10 శాతం మద్యం షాపులు కేటాయించాలి



నెల్లూరు,మనం న్యూస్: భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం రామ్మూర్తి నగర్ నందు బుధవారం మధ్యాహ్నం నాలుగు గంటలకు మీడియా సమావేశం జరిగింది. పై సమావేశంలో బిజెపి ఓబీసీ మోర్చా కోస్తా ఆంధ్ర జోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి నూతన మద్యం పాలసీ నందు రాష్ట్రవ్యాప్తంగా 3700 పైగా ఉన్న మద్యం షాపుల్లో 340కుపైగా 10 శాతం షాపులను గౌడ కల్లుగీత కార్మిక కుటుంబాలకు కేటాయిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ , బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కేరళ తమిళనాడు కర్ణాటక తెలంగాణ తదితర రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ నుండి ఎక్సైజ్ అధికారులు, మంత్రులు ఎమ్మెల్యేలతో కూడినటువంటి బృందం పర్యటించి అక్కడి మద్యం పాలసీని అధ్యయనం చేసి తదనుగుణంగా ఆంధ్రప్రదేశ్లో కూడా నూతన మద్యం పాలసీని ఆమలు చేస్తుండడం సంతోషించదగ్గ విషయమని దానిలో భాగంగా గౌడ కళ్ళు గీత కార్మికులకు రిజర్వ్ చేసిన 340కు పైగా మద్యం షాపులను ఆయా ప్రాంతాల్లోని గౌడ కల్లుగీత సొసైటీలకు మాత్రమే టెండర్లు వేసుకునే విధంగా మద్యం షాపులను దక్కించుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు అంతేగాని ధనికులు ఆర్థిక వెసులుబాటు ఉన్నటువంటి గౌడ కులస్తులు దీనిలో జ్వరపడకుండా బినామీలకు తావు లేకుండా పాలసీని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు అట్లే కులవృత్తినే నమ్ముకుని సామాజికంగా ఆర్థికంగా ఎంతో కిందిస్థాయిలో ఉన్నటువంటి గౌడ కల్లుగీత వృత్తిదారులు ఆర్థికంగా సామాజికంగా అన్ని విధాల అభివృద్ధిని సాధించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న గౌడ కల్లుగీత కార్మిక కుటుంబాల అభివృద్ధికి వారి శ్రేయస్సు దృష్ట్యా లైసెన్సుదారులందరికీ ప్రభుత్వం ఉచితంగా మల్టీ ట్రీ క్లింబెర్స్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వమే లైసెన్సుదారులందరికీ ఇన్సూరెన్స్ కట్టాలని తాటి ఈత కొబ్బరి వనాలను పెంచుకునే దానికోసం ప్రతి కల్లుగీత సొసైటీకి ఐదు ఎకరాల పొలాన్ని ఉచితంగా ఇవ్వాలని కళ్ళు వ్యాపారాన్ని ప్రోత్సహించ ప్రోత్సహించాలని ప్రతి మద్యం షాపులో మీరా ఉత్పత్తులను అమ్మే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు ఇతర రాష్ట్రాలలో మాదిరిగా తాటి ఈత కొబ్బరి ఉత్పత్తులకు డిమాండ్ ను కల్పించాలని తమిళనాడు ప్రభుత్వం చెన్నై టీ నగర్ లో ఏర్పాటు చేసినట్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధానిలో తాటి ఈత కొబ్బరి రీసర్చ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని తద్వారా తాటి బెల్లం కలకండ తాటి పండ్ల ద్వారా జ్యూస్ సేకరించి జ్యూస్ మరియు చాక్లెట్స్ కేక్స్ ఇతర తినుబండారాలను తయారు చేసి విక్రయించాలని గృహోపకరణాలు తయారుచేసి మార్కెటింగ్ చేసే దానికి అవకాశం కల్పించాలని తాటి ఆకులు తాటి వేళ్ళు బెరడు కొబ్బరి పీచు కొబ్బరికాయలు, కొబ్బరి ఆకులు, కొబ్బరి మట్టలు అలాగే తాటి ముట్టెలు తాటి ముంజలు తదితరాల ద్వారా శ్రీలంక, మలేషియా, తదితర దేశాలలో తయారయ్యే విధంగా బయో డీజిల్ తయారుచేసి ప్రభుత్వ వాహనాలకు , ఇతర ప్రైవేటు సంస్థల వాహనాలకు విక్రయించడం ద్వారా పళ్ళు పొల్యూషన్ నివారించడం తక్కువ కత్తితో రవాణా సదుపాయాలను పొందడం జరుగుతుందని దీనిని కూడా రాష్ట్ర ప్రభుత్వం మంచి మనసుతో పరిశీలించాలని ఆయన కోరారు. పై కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోసూరు బాలయ్య గౌడ్, ఓబీసీ మోర్చా తిరుపతి జిల్లా ఇంచార్జ్ కోసూరు వెంకట సుధీర్, ఓబీసీ మోర్చా నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తిరకాల శివా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## వీధి కుక్కల నియంత్రణకు నిరంతరం చర్యలు

**మేయర్ స్రవంతి జయవర్ధన్**

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో వీధి కుక్కల నియంత్రణకు నిరంతరం కఠిన చర్యలు తీసుకుంటున్నామని మేయర్ స్రవంతి జయవర్ధన్ తెలియజేసారు. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలోని ఎ బి సి విభాగాన్ని మేయర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వీధి కుక్కల నియంత్రణకు ప్రజలనుంచి ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయని, వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వీధి కుక్కలను పట్టుకుని, వాటికి వ్యాక్సినేషన్ వేయటం, శస్త్ర చికిత్సలు చేయించి తిరిగి అదే చోట వదిలేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని మేయర్ తెలిపారు. వీధి కుక్కల సమస్యలపై హెల్ప్ లైన్ నెంబర్ కు గాని, స్థానిక సచివాలయాలలోని శానిటేషన్ కార్యదర్శులకు గాని, పారిశుధ్య విభాగం సిబ్బందికి గాని, నగర పాలక సంస్థ కార్యాలయంలో గాని నేరుగా సంప్రదించి సమాచారం అందించి పరిష్కారం పొందాలని మేయర్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసరు చైతన్య , వెటర్నరీ వైద్యులు మదన్ మోహన్ , శానిటరీ సూపర్వైజర్ సురేంద్ర , మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనం ను కలిసిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్



నెల్లూరు, మనం న్యూస్: బుధవారం రాత్రి నెల్లూరు చేరుకున్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేశ్ కు టూరిజం అధికారులు స్వాగతం పలికారు.స్వాగతం పలికిన వారిలో,పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ ఆర్.రమణ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రమణ్యం రాజు,డివిజనల్ మేనేజర్ సిహెచ్. శ్రీనివాసరావు డిఇ, వంశీ కృష్ణ యూనిట్ ఇన్చార్జి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున పలువురు నాయకులు వచ్చి స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖమంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి గృహానికి రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ చేరుకున్నారు. ఈసందర్భంగా మంత్రి దుర్గేష్ కు మంత్రి ఆనం,నాయకులు,కార్య కర్తలు స్వాగతం పలికించారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎన్ డిసిసిబి చైర్మన్ ధనుంజయ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఆనం రంగ మయూర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు నూతి దశరథరామయ్య తండ్రి ఉత్తర క్రియలు కు హాజరైన చేజర్ల



ఇందుకూరుపేట, మనం న్యూస్ : సీనియర్ పాత్రికేయులు నూతి దశరథరామయ్య తండ్రి పరంధామయ్య ఉత్తర క్రియలు సందర్భంగా,తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామములోని వారి నివాసంలో, పరంధామయ్య కు నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. వీరితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పి ఎల్ రావు,బొద్దుకూరు సుధాకర్,ఎస్ కె రసూల్ తదితరులు కూడా ఉత్తర క్రియలు కు హాజరై పరంధామయ్య కి నివాళులు అర్పించారు.

# పశువులు రోడ్లపై సంచరిస్తే తరలింపు తప్పదు

**వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్**



నెల్లూరు,మనం న్యూస్, (కార్పోరేషన్): ప్రధాన రోడ్లమీద వాహనదారులకు అడ్డంకిగా మారిన పశు వులపై వాటి యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవని, వాటిని గోశాలకు తరలిస్తామని నగరపాలక సంస్థ వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్ హెచ్చరించారు. పురపాలక శాఖ మంత్రి డాక్టర్ నారాయణ, కమిషనర్ సూర్యతేజల ఆదేశాల మేరకు సంచార పశువులను గోశాలకు తరలించే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వెటర్నరీ వైద్యుని నేతృత్వంలో రెండు బృందాలు స్థానిక ఆర్టీసీ బస్టాండ్, పాత మున్సిపల్ కార్యాలయం రోడ్డు, కూరగాయలు మార్కెట్ ప్రాంతాల్లో రోడ్లపై సంచరిస్తున్న 8 పశువులను కల్లూరుపల్లి గోశాలకు బుధవారం తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ వాహన ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్లపై సంచరించే పశువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. పశువులను గోశాలకు తరలించి వాటి సంరక్షణ బాధ్యతలను నగరపాలక సంస్థ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. పశువులను యజమానులు వాళ్ల ప్రాంగణాలలోనే ఉంచుకోవాలని, రోడ్లపై వదిలితే తప్పనిసరిగా వాటిని గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు. స్పెషల్ డ్రైవ్ ను నగర వ్యాప్తంగా ప్రతిరోజూ నిర్వహించి సంచార పశువులను తరలిస్తామని డాక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## మాగుంట పార్వతమ్మకు ఆదాల అశ్రునివాళి

నెల్లూరు, మనం న్యూస్: మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ పార్థివ దేహానికి పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డిగారు ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు ఆయన బుధవారం సాయంత్రం మాగుంట నివాసంలో అనారోగ్యంతో మరణించిన మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలు వేసి అశ్రుని వాళులర్పించారు. ఈసందర్భంగా ఆదాల ప్రభాకర్ రెడ్డిగారు మాగుంట పార్వతమ్మ కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి గారిని కలిసి మాగుంట పార్వతమ్మ మరణానికి సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. మాగుంట పార్వతమ్మ పార్థివ దేహానికి నివాళు లర్పించిన వారిలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, ఆగాల శ్రీనివాసరెడ్డి, స్వర్ణ జీవన్ ప్రసాద్, బెల్లంకొండ వెంకయ్య, కార్యా నవీన్ తదితరులు ఉన్నారు.

## పార్వతమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన టైలర్స్ అసోసియేషన్





కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 25: కావలి మాజీ శాసన సభ్యురాలు మాగుంట పార్వతమ్మ మరణం చెందటం పై కావలి టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీగా వచ్చి గవర్నమెంట్ హాస్పిటల్ బ్రిడ్జి సెంటర్లో ఏర్పాటుచేసిన పార్వతమ్మ చిత్రపటానికి బుధవారం ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ మా టైలర్స్ అసోసియేషన్ ఎదుగుదలకు అభివృద్ధికి ఎనలేని సహాయ సహకారాలు అందించారని, మాగుంట పార్వతమ్మ మరణించిన విషం తెలిసి వారి పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులు రఫీ, మాలకొండయ్య, ప్రెసిడెంట్ రమేష్, వైస్ ప్రెసిడెంట్ శ్రీహరి, సెక్రటరీ రెహమాన్, ట్రెజరర్ వేణు, జాయింట్ సెక్రెటరీ ఆలా శ్రీనాథ్, రసూల్, లక్ష్మణ్, వెంకట్రావు, గోపి, శ్రీను, చాన్ బాషా, సుబ్బారావు, లక్ష్మయ్య, కావలి టైలర్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.

## పార్వతమ్మ భౌతికకాయానికి వేమిరెడ్డి దంపతుల నివాళి



నెల్లూరు, మనం న్యూస్: పార్లమెంటు మాజీ సభ్యురాలు, వివాదరహితులు మాగుంట పార్వతమ్మ భౌతికకాయానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు నివాళులు అర్పించారు. మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ బుధవారం ఉదయం స్వర్గస్తులైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భౌతిక కాయానికి నివాళులు అర్పించిన వారు.. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. మాగుంట పార్వతమ్మ మృతి బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పార్వతమ్మ మరణం నెల్లూరు, ప్రకాశం జిల్లావాసులకు తీరని లోటన్నారు. మాగుంట కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులు అర్పించినవారిలో డిప్యూటీ రూప్‌కుమార్‌యాదవ్, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడు మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలు



నెల్లూరు,మనం న్యూస్: గురువారం మధ్యాహ్నం 4 గంటలకు మాగుంట పార్వతమ్మ అంతిమయాత్ర అని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. అనారోగ్య కారణాలతో చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మాగుంట పార్వతమ్మ మృతి చెందారని అన్నా రు.అన్ని ప్రముఖ ఆలయాల్లోని వేద పండితుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాల అనంతరం గురువారం మధ్యాహ్నం నెల్లూరు నగరంలో అంతిమయాత్ర మా కుటుంబానికి మా అన్న మాగుంట సుబ్బరామిరెడ్డి మరణాంతరం పెద్దదిక్కుగా ఉన్న మా వదినమ్మ మాగుంట పార్వతమ్మ మృతి మా కుటుంబానికి తీరని లోటు అని అన్నారు.

## మాగుంట పార్వతమ్మకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నివాళులు



నెల్లూరు, మనం న్యూస్: మాజీ పార్లమెంటు సభ్యురాలు మాగుంట పార్వతమ్మ పార్థివ దేహానికి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన బుధవారం సాయంత్రం నెల్లూరు మాగుంట లేఔట్ లోని మాగుంట నివాసంలో పార్వతమ్మ పార్థివ దేహాన్ని సందర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, అరవ శీను, శంషుద్దీన్, దిలీప్, మన్నేపల్లి రఘు, చెక్కా సాయి సునీల్ తదితరులు పాల్గొన్నారు.